కరీంనగర్ సూర్య

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 05 డిసెంబర్ 2023 8 పేజీలు


## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న

# కరీంనగర్ కలెక్టర్ పమేల సత్పతి



**సూర్య మల్యాల**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని సోమవారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి దర్శించుకున్నారు ఈ సందర్భంగా కలెక్టర్ల పమేల సత్పతి కుఆలయ అధికారులు ప్రత్యేక స్వాగతం పలికారు అనంతరం ఆలయ అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి (వివరాలు 2లో)

# అధ్యక్షా...



- జిల్లా నుండి తొలిసారి శాసన సభకు ఎన్నికైన ఏడుగురు ఎమ్మెల్యేలు
- కాంగ్రెస్ నుండి ఐదుగురు... బిఆర్ఎస్ నుండి ఇద్దరు...
- సీనియర్లను ఓడించి అసెంబ్లీలోకి అడుగుపెడుతున్నారు...



వేములవాడ
**ఆది శ్రీనివాస్**
కాంగ్రెస్



మానకొండూర్
**కవ్వంపల్లి సత్యనారాయణ**
కాంగ్రెస్



హుజురాబాద్
**పాడి కౌశిక్‌రెడ్డి**
బీఆర్ఎస్



ధర్మపురి
**లక్ష్మణ్‌కుమార్**
కాంగ్రెస్



రామగుండం
**మక్కాన్ సింగ్ ఠాకూర్**
కాంగ్రెస్



కోరుట్ల
**కల్వకుంట్ల సంజయ్ కుమార్**
బీఆర్ఎస్



చొప్పదండి
**మేడిపల్లి సత్యం**
కాంగ్రెస్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మొదటిసారిగా తెలంగాణ శాసనసభకు ఏడుగురు నియమితులైనారు.కాంగ్రెస్ నుండి ఐదుగురు, బిఆర్ఎస్ నుండి ఇద్దరు ఎన్నికయ్యారు.వీరిలో వేములవాడ నుండి ఆది శ్రీనివాస్,హుజురాబాద్ నుండి పాడి కౌశిక్ రెడ్డి,మానకొండూరు నుండి కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి నుండి మేడిపల్లి సత్యం,రామగుండం నుండి మక్కన్ సింగ్ ఠాకూర్, ధర్మపురి నుండి అడ్లూరి లక్ష్మణ్ ,కోరుట్ల నుండి కల్వకుంట్ల సంజయ్ మొదటి సారి శాసనసభకు ఎన్నికయ్యారు. ఆరుసార్లు వరుసగా విజయం సాధించిన కొప్పుల ఈశ్వర్ పై కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్, హుజరాబాద్ నియోజక వర్గంలో కొన్ని సంవత్సరాలుగా వరుస విజయాలు సాధించిన బీజేపి ముఖ్య నేత ఈటెల రాజేందర్ పై పాడి కౌశిక్ రెడ్డి గెలిచి రికార్డ్ సృష్టించారు. ఇలా మొదటిసారి శాసనసభ్యులుగా విజయం సాధించి శాసనసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

# కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆవశ్యకత ఉంది

- కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలపై న్యాయ విచారణ చేపట్టి వాస్తవాలను తెలంగాణ సమాజానికి తెలియజేయాలి..

- పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి



**సూర్య జగిత్యాల**

కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆవశ్యకత ఉందని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాలలోని ఇందిరా భవన్ లో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం పట్ల హర్షం వ్యక్తం ప్రకటించారు. ఉద్యమ నాయకుడిగా కేసీఆర్కు రెండుసార్లు అధికారం అప్పగిస్తే 60వేల కోట్లతో మిగులు బడ్జెట్తో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని 6లక్షల కోట్ల అప్పులతో కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, తెలంగాణ దశాబ్దకాలం వెనకబడిందని అన్నారు. కామారెడ్డిలో కేసీఆర్ ఓటమి ప్రజలకు కేసీఆర్ పట్ల వ్యతిరేకతకు అద్దం పడుతోంది. కమిషన్ల కక్కుర్తితో నిధులు దుర్వినియోగం చేశారని అన్నారు. 2009లో ఉమ్మడి రాష్ట్రంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే ఇల్లు లేని నిరుపేదల కోసం ఇళ్లు నిర్మించాలనే అంశాన్ని తెరపైకి తీసుకువచ్చామని, ఇళ్ల నిర్మాణం కోసం భూసేకరణ చేపట్టి, ఒక్కొక్కరికి 100గజాల స్థలం చొప్పున 4000 మందికి ఇళ్లు కేటాయించామని గుర్తు చేశారు. వివిధ దశల్లో ఉన్న ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయితే కాంగ్రెస్ కు (మిగతా 2లో)

# కనగర్తిలో వృద్ధురాలు హత్య

**సూర్య ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన మట్ట లక్ష్మి (70) అనే వృద్ధురాలు హత్య గురయ్యింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం సాయంత్రం సుమారు ఆరు గంటలకు గ్రామ సర్పంచ్ మట్ట రజిత స్వయాన అత్త మట్ట లక్ష్మి సాయంత్రం ఇంటి ముందు గద్దపై సేద తీరుస్తుండగా అదే గ్రామానికి చెందిన రామంచ కుమార్ అనే యువకుడు అకస్మాత్తుగా వచ్చి ఆమెపై కత్తులతో దాడి చేయగా బాధిత వృద్ధ మహిళ కేకలు వేయడంతో స్థానికులు అక్కడికి చేరుకొని అతన్ని పట్టుకొని చెట్టుకు తాళ్లతో కట్టేసి స్థానిక పోలీసులకు సమాచారం అందించి వారికి అప్పజెప్పినట్లు తెలిపారు. రక్తమడుగులతో (మిగతా 2లో)

# కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆవశ్యకత ఉంది

(మొదటి పేజీ తరువాయి)

పేరు వస్తుందనే అక్కసుతో ఇళ్ల నిర్మాణం కనుమరుగు చేసి, డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం చేపట్టారని ఆరోపించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటు వేస్తే డబుల్ బెడ్ రూం ఇల్లు రద్దుచేస్తారని ప్రచారం చేసి, లబ్ధిదారులను భయాందోళనలకు గురిచేశారని ఆరోపించారు. మోడీ పాలనలో పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో నిత్యావసర సరుకుల ధరలు పెరిగి, సామాన్యులపై భారం మోపారని, నల్ల చట్టాలు తాత్కాలికంగా ఉపసంహరించుకున్నప్పటికి రైతుల మెడపై ఇంకా నల్ల చట్టాల కత్తి వేలాడుతూనే ఉందన్నారు. జీఎస్టీతో పన్నుల విధానం సరళీకరణతో పన్నులు తగ్గించాల్సి ఉండగా, మరింతగా పన్నుల భారం వేశారని విమర్శించారు. యూపీఏ పాలనలో బ్యారెల్ ముడిచమురు ధర 105 డాలర్లు ఉన్నప్పుడు డీజిల్ రూ.55, పెట్రోల్ రూ.70 ఉందని, మోడీ పాలనలో ముడి చమురు బ్యారెల్ ధర 80డాలర్లు ఉన్నప్పటికి డీజిల్ రూ.100, పెట్రోల్ రూ.110 ఉందని, ప్రధానమంత్రి మోడీ అదాని, అంబానీలను రుణ విముక్తులను చేస్తున్నారని, రైతాంగాన్ని రుణ విముక్తులను చేయడంలో శ్రద్ధ చూపడం లేదని ఆరోపించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని లోకసభ సీట్లను కాంగ్రెస్ గెలుపొందాల్సిన అవసరం ఉందన్నారు. కడియం శ్రీహరి వ్యాఖ్యల్లో కుట్ర కోణం దాగుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల అమలుకు ప్రాధాన్యత ఇవ్వాలని, కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్ర జల వనరుల శాఖ అనుమతి లేదని పేర్కొన్నారని, సీడబ్ల్యూసీ అనుమతి లేకుండా రుణ సౌకర్యం ఎలా కల్పించారని, అనుమతులు ఎలా మంజూరు చేశారనే అంశాలపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టి, వాస్తవాలను వెలికి తీసి, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్వహణ లోపం, సాంకేతిక లోపం, నిర్వహణ లోపాలను తెలంగాణ సమాజానికి తెలియజేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పై ఉందని జీవన్రెడ్డి అన్నారు. తమ్మిడి హెట్టి బ్యారేజ్ను కేవలం రూ.10వేల కోట్లతో నిర్మాణం చేపడితే నేరుగా సుందిళ్లకు నీటిని సరఫరా చేయవచ్చని. తమ్మి డి హెట్టి బ్యారేజ్ నిర్మాణానికి అన్ని అనుమతులు ఉన్నా కేసీఆర్ కేవలం కమిషన్ల కక్కుర్తితో కాళేశ్వరం నిర్మాణం చేపట్టారని అన్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజం జగిత్యాల ఎమ్మెల్యేగా గెలుపొందిన డాక్టర్ సంజయ్ కుమార్ కు శుభాకాంక్షలు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు కష్టపడి పనిచేశారు. కార్యకర్తలు మానసిక స్థైర్యం కోల్పోవద్దు.. అందరికి అందుబాటులో ఉండి, సేవలందిస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్రెడ్డి అన్నారు. జగిత్యాల నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని జీవన్రెడ్డి అన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్త పై బీఆర్ఎస్ నాయకుల దాడి

**- సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి అతని అనుచరులపై కేసు నమోదు**

**సూర్య ముత్తారం**

కాంగ్రెస్ కార్యకర్త పై దాడి చేసిన ముత్తారం సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి అతని అనుచరులపై కేసు నమోదు చేసినట్లు ముత్తారం ఎస్సై మధుసూదన్ రావు తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మైదంబండ గ్రామ పంచాయతీలోని సర్వారం గ్రామానికి చెందిన పెయ్యల పోశం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గెలుపొందిందని సంబరాలు చేసుకుంటుండగా సర్వారం గ్రామానికి చెందిన చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, జంగా వెంకట్ రెడ్డి, చీరాల కుమార్, కావు ప్రతాప్ రెడ్డి, చీరాల శ్రీను, సోలేటి సంతు అక్కడికి వచ్చి తనపై దాడి చేశారని పోశం పోలీస్ స్టేషన్ లో ఆదివారం రాత్రి ఫిర్యాదు చేశాడు. అడ్డువచ్చిన తన కుమారుడు సాయి తేజ, భార్య స్వరూపను సైతం కట్టెలతో కొడుతూ కాళ్లతో తన్నుతూ చేతులతో పిడు గుద్దులు గుద్దారని ఫిర్యాదులో బాధితులు పేర్కొన్నారు. గ్రామంలో విచారణ జరిపి దాడి చేసిన రాజిరెడ్డితో పాటు పలువురిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. శ్రీధర్ బాబు గెలుపును జీర్ణించుకోలేకనే మా కార్యకర్తలపై దాడి దాడిని ఖండిస్తున్నాం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సదానందం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీధర్ బాబు మంథని ఎమ్మెల్యేగా గెలుపొందడాన్ని జీర్ణించుకోలేకనే బీఆర్ఎస్ పార్టీకి చెందిన సింగిల్ విండో చైర్మన్, తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులపై అకారణంగా దాడి చేయడం పిరికి పంద చర్యని మాజీ జెడ్పిటిసి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం అన్నారు. కాంగ్రెస్ నాయకులపై అకారణంగా ఇంటికెళ్లి దాడి చేసిన చైర్మన్ రాజిరెడ్డితో పాటు తన అనుచరులపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆయన డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్యే కు ఘన సన్మానం

**సూర్య-పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి ఎమ్మెల్యే గా గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయరామనరావు ను సోమవారం పెద్దపల్లి జిల్లా రియల్టర్ల సంఘం అధ్యక్షుడు పెగడ రమేష్ ఆధ్వర్యంలో ఆ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువా కప్పి గజమాల తో సన్మానించారు. పెద్దపెల్లి జిల్లా రియాల్టర్స్ సమస్యలు పరిష్కరించాలని, గత పాలకులు పెద్దపల్లి రియాల్టీలను ఎన్నో ఇబ్బందులకు గురి చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఎన్నోసార్లు ఆ పాలకులను కలిసి పెద్దపెల్లి జిల్లా అసోసియేషన్ తరపున తమ ఇబ్బందులను తెలియజేయడం జరిగిందని, అయినా ఆ పాలకులు కఠిన నిర్ణయాలు తీసుకొని ఉక్కు పాదం కింద తొక్కే విధంగా వ్యవహరించడం జరిగిందని వాపోయారు. తమ ఇబ్బందులను తొలగించాలని కోరారు. రియల్ టర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు రేగుంట అశోక్ గౌడ్ ,కటికనపల్లి రవి తదితరులు ఉన్నారు.

# మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు గెలుపుకు సహకరించిన నాయకులకు,కార్యకర్తలకు కృతజ్ఞతాభివందనాలు.

**- మండల కాంగ్రెస్ పార్టీ. మంథని**

**సూర్య మంథని**

మంథని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిల్ల శ్రీధర్ బాబు గెలుపుకు అఖండ మెజార్టీ తో గెలిపించిన మంథని నియోజకవర్గ ప్రజలకు, మంథని మండల నాయకులకు, కార్యకర్తలకు,కాంగ్రెస్ పార్టీ అభిమానులకు అన్ని అనుబంధ సంఘాల నాయకులకు మంథని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. మంథని మండలం లో ప్రియతమ నాయకులు దుద్దిల్ల శ్రీధర్ బాబు కు 4786.మెజారిటీ వచ్చినందుకు చాలా సంతోషం గా ఉందని ,అందరికీ ఎల్లప్పుడూ కష్టసుఖాల్లో కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, ఎంపీపీ కొండ శంకర్, మంథని అసెంబ్లీ ఎన్నికల మీడియా కన్వీనర్ ఇనుముల సతీష్, మండల మరియు టౌన్ ప్రచారకమిటీ చైర్మన్ వోద్నాల శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి జనగామ నర్సింగరావు, కుడుదుల వెంకన్న,జిల్లా ఉపాధ్యక్షులు నూకల బానయ్య ,మంథని టౌన్ అధ్యక్షులు పోలు శివ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్,, వైస్ ఎంపీపీ స్వరూప్ రెడ్డి,ఎంపిటిసిలు ప్రభాకర్ రెడ్డి, రాజయ్య , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్,మరియు నాయకులు పాల్గొన్నారు.

# మొక్కులు చెల్లించుకున్న కాంగ్రెస్ నాయకులు

**సూర్య సిరిసిల్ల టౌన్**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 101 కొబ్బరికాయలు కొడతానని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు మొక్కుకోగా అట్టి మొక్కును చెల్లించుకున్నారు. రాష్ట్రంలో బి ఆర్ఎస్ పార్టీ అరాచక పాలన పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 101 కొబ్బరి కాయలు కొడతానని సిరిసిల్ల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కి మొక్కగా నిన్నటి ఫలితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతుండడంతో ఈరోజు వెంకన్నకు మొక్కులు చెల్లించుకున్నారు. ఆకునూరి బాలరాజు సమక్షంలో 101కొబ్బరికాయలను కొట్టి మొక్కులు చెల్లించారు. దుష్ట పాలన అంతమై కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలంతా కోరుకున్నారని దానికి అనుగుణంగానే ఫలితాలు వచ్చాయని కాంగ్రెస్ పార్టీ ప్రజా అవసరాల ను దృష్టిలో పెట్టుకొని ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయబోతున్నామని ఆకునూరు బాలరాజు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ గౌడ్,మాజీ కౌన్సిలర్ ఎల్లె లక్ష్మీనారాయణ,పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు గోలి వెంకటరమణ,కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కాముని వనిత,వెలుముల స్వరూప,కౌన్సిలర్ ఆకునూరి విజయ తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న కరీంనగర్ కలెక్టర్ పమేల సత్పతి

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వెంకటేష్ ఆలయ సూపరింటెండెంట్ సునీల్ కుమార్ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ఆర్ ఐ తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# కనగర్తిలో వృద్ధురాలు హత్య

(మొదటి పేజీ తరువాయి)

పడి ఉన్న వృద్ధురాలను జమ్మికుంట ప్రభుత్వ దవాఖానకు తరలించగా మార్గమధ్యంలో చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. వృద్ధ మహిళను యువకుడు ఎందుకు పొడిచి హత్య చేసినట్లు పూర్తి వివరాలు తెలియ రాలేదు. జరిగిన సంఘటనపై పోలీసులు విచారణ చేస్తున్నట్లు తెలిసింది.

# ప్రజాసేవకె నా జీవితం అంకితం

**-కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్**

**సూర్య మెట్ పల్లి టౌన్**

వైద్యునిగా ఇన్ని రోజులు ప్రజలకు సేవ చేశాను, మొదటిసారి నియోజకవర్గ ప్రజలకు వైద్య సేవతో పాటు ప్రజాసేవ చేసే అవకాశం కల్పించినందుకు, ఈ జీవితం ప్రజాసేవకే అంకితం అని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ప్రజలకు ఎన్నో వైద్య సేవలు అందించాను,అప్పుడే నిర్ణయించుకున్న నా నియోజకవర్గ ప్రజలకు వైద్య సేవతో పాటు, ప్రజాసేవ కూడా చేయాలని అందుకే శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసినట్లు తెలిపారు. కోరుట్ల నియోజకవర్గ ప్రజలు కూడా దానికి అనుకూలంగానే నాన్ లోకల్ ప్రత్యర్థులకు దీటుగా తమ బిడ్డగా నన్ను ఆదరించి, ఆశీర్వదించారని అందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఎన్నికలలో తన ప్రత్యర్థి ధర్మపురి అరవింద్ తనపై, తన కుటుంబం పై ఎన్నో విమర్శలు చేశారని, వాటికి తమ కుటుంబం ఎంతో బాధపడిందని అన్నారు. రాజకీయాలలో విజయా, అపజయాలు ప్రజల నిర్ణయం అని వాటిని కుటుంబాల వరకు తీసుకురావద్దని, నా వ్యక్తిత్వం అలాంటిది కాదని ఆయన అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇతర పార్టీ నాయకులు ఇచ్చిన సలహాలు కూడా తీసుకొని అభివృద్ధికి మరింత తోడ్పడుతాను అని అన్నారు. అలాగే నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా మీ ఇంటి పెద్ద కొడుకు లాగా ఉంటానని మీకు సేవ చేస్తానని, అలాగే ముందుగా నియోజకవర్గంలో ప్రజలకు వైద్య సేవలు విద్యార్థులకు అవసరమైన నాణ్యమైన విద్యను అందించడానికి నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయిన్పల్లి చంద్రశేఖర రావు తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కి ఎంపికైన భూపతిపూర్ క్రీడాకారుడు

**- రెండు విభాగాల్లో మొదటి స్థానం**

**సూర్య,రాయికల్**

మండలంలోని భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సమీర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ విభాగంలో ట్రిపుల్ జంప్ లో మొదటి స్థానం,హై జంప్ లో మొదటి స్థానాన్ని సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని వ్యాయామ ఉపాధ్యాయుడు బందెల శ్రీనివాస్ తెలిపారు.రాష్ట్ర స్థాయికి ఎంపికైన సమీర్ ని, వ్యాయామ ఉపాధ్యాయుడు బందెల శ్రీనివాస్ లను పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ జక్కుల రాజేంద్రప్రసాద్,ప్రధానోపాధ్యాయురాలు వెంకట రమణి,సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్,ఉపాధ్యాయులు అభినందించారు.

# శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల మెగా స్పోర్ట్స్ మీట్ - 2కె23 ప్రారంభోత్సవం

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

తిమ్మాపూర్ మండలంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో స్పోర్ట్స్ మీట్ 2కె23 డిసెంబర్ నెల 4వ తేదీ నుండి 9వ తేదీ వరకు వారం రోజుల పాటు నిర్వహించబోయే మెగా స్పోర్ట్స్ మీట్ ను శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి, డైరెక్టర్ కర్రా నరేందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వెంకటేశ్వర్లు జ్యోతి ప్రజలను చేసిప్రారంభించారు. ఈ స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సవంలో విద్యార్థులు శాస్త్రీయ నృత్యం ద్వారా అతిథులకు ఆహ్వానం పలికారు. ఇట్టి మెగా స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సవం చాలా అట్టహాసంగా, కనులవిందుగా ఒలంపిక్స్ గేమ్స్ తరహాలో క్రీడాకారులు వివిధ రకాల డ్రెస్



అలంకరణలో మార్చ్ ఫాస్ట్ ద్వారా గార్డ్ ఆఫ్ హానర్ నిర్వహించారు. కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి, డైరెక్టర్ కర్రా నరేందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.వెంకటేశ్వర్లు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ నర్సింహారెడ్డితో సహా క్రీడాజ్యోతిని వెలిగించి ఆటల పోటీలను ప్రారంభించారు.ఇట్టి సందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి క్రీడల్లో విద్యార్థులు పాల్గొనడం వలన వారు మానసిక ఉల్లాసం, శరీర సౌష్టవం పొందవచ్చు అని చెప్పారు. డైరెక్టర్ కర్రా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి క్రీడల్లో పాల్గొ నడం వలన పోటీతత్వం, ఏకాగ్రతను విద్యార్థులు పెంపొందించు కొందురని తెలియ జేశారు. అటు తరువాత కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదికే పరిమితం కాకుండా క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఇట్టి వారం రోజుల స్పోర్ట్స్ మీట్ లో తరగతులకు ఆటంకం కలగకుండా నిర్దేశించిన సమయం ప్రకారం స్పోర్ట్స్ మీట్ లో పాల్గొనాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ స్పోర్ట్స్ మీట్



లో పాల్గొన్న క్రీడాకారులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ తో పాటు విజేతలకు బహుమతి ప్రధానం కూడా చేయగలరని తెలియజేశారు. ఇట్టి వారం రోజుల స్పోర్ట్స్ మీట్ లో నిర్వహించబోయే ఈవెంట్స్ క్రికెట్, వాలీబాల్, రన్నింగ్ త్రో బాల్, కబడ్డీ, చెస్, క్యారమ్స్, బ్యాడ్మింటన్ మరియు షార్ట్పుట్ మొదలగు వివరాలను స్పోర్ట్స్ మీట్స్ కార్య నిర్వాహకులు డాక్టర్ ఎం. శ్రీరామచంద్, టి. వినయ్ వివరించారు.ఇట్టి స్పోర్ట్స్ మీట్ ప్రారం భోత్సవం కార్యక్రమంలో కళాశాల పాల నాధికారి పారువెల్ల రామారావు, స్పోర్ట్స్ ఇన్చార్జ్ గొంటి రమేష్, డిపార్ట్మెంట్ విభాగా ధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు పారమిత విద్యార్థులు ఎంపిక

**సూర్య,కరీంనగర్ రూరల్**



స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ ఉన్నత పాఠశాలకు చెందిన వి. అశ్విత 10వ తరగతి, బి. వంశిక, 9వ తరగతి చదువుతన్న విద్యార్థులు, ఇటీవల కరీం నగర్ లో నిర్వహించిన, సీనియర్స్ మహిళా కబడ్డి జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో, అత్యంత ప్రతిభ కనబరిచి, రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల, ప్రధానోపాధ్యాయులు రితీష్ మెహతా తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కబడ్డి అసోసియేషన్ ఆద్వర్యంలో ఈనెల 4 నుంచి 6 వరకు నిజామాబాద్ జిల్లా మెండోరా లో రాష్ట్రస్థాయి సీనియర్ మహిళా కబడ్డి చాంపియన్ పోటీలలో అశ్విత, వంశిక లు పాట్గొంటారన్నారు.అదే విధంగా 67వ ఎస్.జి. ఎఫ్. రాష్ట్రస్థాయి కరాటే చాంపియన్ షిప్ పోటీలకు ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు.ఎస్.జి. ఎఫ్. తెలంగాణ రాష్ట్ర అద్వర్యంలో డిసింబర్ 5 నుంచి 7వ తేది వరకు నల్గొండ జిల్లా ఇండోర్ స్టేడియంలో 67వ ఎస్. జి. ఎఫ్. రాష్ట్ర స్థాయి కరాటే చాంపసియన్ షిప్ పోటీలలో అండర్ 14 బాలుర విభాగంలో యల్. ప్రితమ్, 7వ తరగతి, అండర్ 17 విభాగంలో యల్.సుప్రీత్, 9వ తరగతి, టి. రిషికుమార్ 10వ తరగతి పాల్గొంటారన్నారు. రాష్ట్రస్థాయిలో పాల్గొన్న విద్యార్థులను పారమిత విద్యా సంస్థల చైర్మన్ డా. ఇ ప్రసాదరావు, డైరెక్టర్లు అనూకర్ రావు, రశ్మిత, ప్రసూన వినోద్ రావు, వి.యు.యం. ప్రసాద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రితీష్ మెహతా, ప్రోగ్రామ్ హెడ్, గోపిక్రిష్ణ, సమన్వయకర్తలు రవీంద్రపాత్రో, రాము, హరిప్రియ, సరిత, పి.ఇ.టి రాజు, మల్లేశం లు పాల్గొన్నారు.

# మొక్కు తీర్చుకున్న కౌశిక్ రెడ్డి వీరాభిమాని గెల్లు శ్రీనివాస్ యాదవ్

**సూర్య, వీణవంక**



హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలవాలని ఇటీవల వీణవంక మండలం ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ వీణవంక శ్రీ వెంకటేశ్వర దేవాలయం నుండి ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం వరకు పాదరక్ష లేకుండా పాదయాత్ర నిర్వహించారు. అతని కోరిక మేరకు హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే గా గెలిచిన పాడి కౌశిరెడ్డికి శు భాకాంక్షలు తెలుపుతూ మొక్కు తీర్చుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నా కోరికను మన్నించి కౌశిక్ రెడ్డిని ఎమ్మెల్యేగా చేసినందుకు 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకోవడం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో అధ్యక్షులు గంగాడి తిరుపతిరెడ్డి, సర్పంచ్ పర్లపెల్లి రమేష్, చరణ్, కోమల్ రెడ్డి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ లో అభ్యర్థులు పొందిన ఓట్ల వివరాలు

**సూర్య, హుజురాబాద్:**

హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గంలో ఆదివారం జరిగిన లెక్కింపులో బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి 80,333 ఓట్లు సాధించి విజయం పొందారు. కాగా హుజురాబాద్ నియోజకవర్గం నుండి మొత్తం 22 మంది అభ్యర్థులు పోటీపడ్డారు. వారి ఓట్ల వివరాలు ఇలా ఉన్నాయి. బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ 63,480, కాంగ్రెస్ అభ్యర్థి వొడితల ప్రణవ్ బాబు 53,164, బీఎస్పీ అభ్యర్థి పల్లె ప్రశాంత్ గౌడ్ 2150 ఓట్లు, డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి మౌటం సంపత్ 1153 ఓట్లు, బరిగే గట్టయ్య యాదవ్ 1096 ఓట్లు, ఏ. మహిపాల్ రెడ్డి 999 ఓట్లు, ఇమ్మడి సతీష్ 924 ఓట్లు, చల్లా తిరుపతి రెడ్డికి 762 ఓట్లు, బిస్సాడీ ముకుందరావు 682 ఓట్లు, ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి చిలువేరు రాకేష్ 592 ఓట్లు, ఎంసిపిఐ యునైటెడ్ పార్టీ అభ్యర్థి జక్క వీరస్వామి గౌడ్ 573 ఓట్లు, అనిల్ గౌడ్ కు 504 ఓట్లు, పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి గంగారపు తిరుపతి 345 ఓట్లు, బలిరాజా పార్టీ అభ్యర్థి ఎస్. రమేష్ బాబు 35 ఓట్లు, బరిగే మాధవరాణి 286 ఓట్లు, సిలివేరి శ్రీకాంత్ 151 ఓట్లు, దళిత బహుజన పార్టీ అభ్యర్థి డి. శ్రీనివాస్ 150 ఓట్లు, న్యూ ఇండియా పార్టీ అభ్యర్థి ఎం. వెంకటేష్ 149 ఓట్లు, పిరమిడ్ పార్టీ అభ్యర్థి చింతా అనిల్ కుమార్ 109 ఓట్లు, ఆర్. రామ్ కుమార్ చైతన్య యువజన పార్టీ అభ్యర్థి బావు తిరుపతి 99 ఓట్లు, నోటాకు 1208 ఓట్లు లభించినట్లు అధికారులు తెలిపారు.

# దుబ్బ మల్లన్న బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలో ధర్మారం దుబ్బ మల్లన్న దేవాలయ బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యా యి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కమిటీ, అధికారులు ఏర్పాటు చేశారు. పురాతన కాలం నాటిదిగా చెబుతున్న ఈ దుబ్బ మల్లన్న దేవాలయంలో ఏకశిలా బండరాయి మూడు ముక్కలుగా నిలువుగా పగిలిపోయి కనిపిస్తోంది ఒక రాతిపై మల్లికార్జున స్వామి కోలువుదీరి నారు ఇల్లంతకుంట రాచపల్లి పూజారులుగా పట్నాలు వేస్తున్నారు దేవాలయంలో కన్య రాయుడు స్వామి కేతమ్మ వాడేలమ్మను భక్తులు కొలుస్తుంటారు. కోరికలు తీరిన భక్తులు ఆలయ ప్రాంగణంలో జువ్వి చెట్టుకు ముడుపులు కడతారు రాతిపై త్రిశూలం తో సుదిబండరాతి భక్తులను తన్మయత్వం చేస్తుంది. ప్రతి సంవత్సరం డిసెంబర్ నుంచి ఉగాది వరకు జాతర కార్యక్రమాలు నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలు భాగంగా సోమవారం దృష్టి కుంభం పెద్దపట్నం స్వామివారి కల్యాణ%శీ%తో జాతర ప్రారంభమైంది.



# హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యేల వివరాలు

**సూర్య, హుజురాబాద్**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో హుజురాబాద్ నియోజకవర్గం అత్యంత ప్రాముఖ్యత ఉంది. ఇక్కడ ఓటర్లలో చైతన్యం ఎక్కువగా ఉంటుందని, తీర్పు విలక్షణంగా ఉంటుందని ప్రతీతి. నియోజకవర్గం ప్రారంభమైన 1952 నుండి 2023 వరకు హుజురాబాద్ ఎమ్మెల్యేలుగా ఉన్న వారి వివరాలు..... 1952లో హుజురాబాద్ ద్వి శాసనసభ నియోజకవర్గంగా ఉంది ౦ 1952లో పొన్నమనేని నారాయణరావు (కాంగ్రెస్ పార్టీ), జీ. వెంకటేశం (సోషలిస్ట్ పార్టీ)

- 1957 లో పోల్సాని నరసింగరావు (స్వతంత్ర అభ్యర్థి)
- 1962లో గుడిపల్లి రాములు
- 1967లో పోల్సాని నర్సింగరావు
- 1972లో వొడితల రాజేశ్వరరావు (కాంగ్రెస్ పార్టీ)
- 1978లో దుగ్గిరాల వెంకట్రావు
- 1983లో కొత్త రాజిరెడ్డి (తెలుగుదేశం పార్టీ)
- 1985లో దుగ్గిరాల వెంకటరావు (తెలుగుదేశం పార్టీ)
- 1989లో కేతిరి సాయి రెడ్డి (స్వతంత్ర అభ్యర్థి)
- 1994లో ఇనుగాల పెద్దిరెడ్డి (తెలుగుదేశం పార్టీ)
- 1999లో ఇనుగాల పెద్దిరెడ్డి (టిడిపి అభ్యర్థి)
- 2004లో కెప్టెన్ వి. లక్ష్మీ కాంతారావు (తెలంగాణ రాష్ట్ర సమితి అభ్యర్థి)
- 2008లో కెప్టెన్ వి. లక్ష్మీ కాంతారావు (టిఆర్ఎస్ అభ్యర్థి)
- 2009లో ఈటల రాజేందర్ (టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి)
- 2010లో ఈటల రాజేందర్ (టిఆర్ఎస్ అభ్యర్థి)
- 2014లో ఈటల రాజేందర్ (టిఆర్ఎస్ అభ్యర్థి)
- 2018 లో ఈటల రాజేందర్ (టిఆర్ఎస్ అభ్యర్థి)
- 2021 ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ ( బిజెపి అభ్యర్థి)
- 2023లో పాడి కౌశిక్ రెడ్డి (బిఆర్ఎస్ అభ్యర్థి) లు ఎన్నికయ్యారు.

# బడుగు, బలహీన వర్గాల పార్టీ కాంగ్రెస్

**సూర్య, వీణవంక**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్కరి సహకారంతో వచ్చిందని వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ ఫిషర్ మెన్ మండల అధ్యక్షులు ఎల్లవేల సదయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కాంగ్రెస్ పార్టీ అని, అందుకు ఆదరించి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం తీసుకొచ్చినందుకు ప్రతి ఒక్కరికి వీణవంక కాంగ్రెస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూసుకుంటామని ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని, దానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. అలాగే మత్స్య కార్మికులకు తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తానని మత్స్య పరిశ్రమకు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను మన వీణవంక మండలానికి అందే విధంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐలవేణి సమ్మయ్య, కొలిపాక సదయ్య, ఎలవేణి శ్యాంసుందర్, కొలిపాక ఆంజనేయులు, రావణవేణి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా విశేష బిల్వార్చన కార్యక్రమం

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో హరిహర క్షేత్రం నందు శ్రీ ఉమా మహేశ్వర స్వామి వారికి సోమవారం సాయంత్రం ఆలయ అర్చకులు డి. ఫణీందర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా విశేష బిల్వార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళా భక్తులు, అయ్యప్ప మాలా ధారణ స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య, ఇల్లందకుంట::**



మండలంలోని రాచపల్లి గ్రామానికి చెందిన గూడపు రవీందర్ ఇటీవల మరణించగా సోమవారం గ్రామ సర్పంచ్ బూస ఆదిలక్ష్మి మృతుని ఇంటికి వెళ్లి ఆ కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు ఈ కార్యక్రమంలో బూస అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా తీర్పును శిరసావహిస్తా

## -తాజా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**సూర్య-గోదావరిఖని:** ఈ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహిస్తానని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలైన రామగుండం తాజా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఇక్కడి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం నుండి తాను రామగుండం నియోజకవర్గ ప్రజల తో ఉండడం జరుగుతుందని, 2018 ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేసినట్లు వివరించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరిగిందని, ఓటమిపాలైన కుంగిపోకుండా ప్రజల మధ్యనే ఉంటూ సమస్యలపై పోరాడుతానని తెలిపారు. ఎన్నికల్లో తన గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉద్యమకారులకు,



తనకు ఓటు వేసిన ప్రజలకు ముందుగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగా ఏర్పాటు కాబోయే ప్రభుత్వం మంచి పనులు చేస్తే సహకరిస్తామని, హామీల అమలులో విఫలమైతే ప్రజలతో కలిసి ఉద్యమిస్తామని చెప్పారు. తమ పార్టీ నాయకుడు మహేష్ పై ఆదివారం రాత్రి కొంతమంది వ్యక్తులు దాడి చేయడం జరిగిందని, ఎన్నికల సమయంలో ఒకరిపై ఒకరు ఆరోపణలు, అభియోగాలు మోపడం జరుగుతుందని, అది ఎన్నికల మట్టుకే ఉండాలని ఆ తర్వాత వాటిని మనసులో పెట్టుకొని కక్ష సాధింపు ధోరణితో దాడులకు పాల్పడడం సరికాదని అన్నారు. తమ కార్యకర్తలకు, నాయకులకు ఏది జరిగినా కాంగ్రెస్ పార్టీ బాధ్యత వహించాల్సి వస్తుందని, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు తాను అండగా ఉంటానని, అధైర్య పడవద్దని భరోసా ఇచ్చారు. పదవుల కోసమో, ఎమ్మెల్యే అవ్వతామనో గులాబీ కండువా కప్పుకోలేదని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం కోసం రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కోసమే రాజకీయాల్లోకి రావడం జరిగిందని చందర్ చెప్పుకొచ్చారు. తన జీవితం ప్రజాసేవకే అంకితమని, ఓటమి ఎదురైనా వెనుకడుగు వేసేది లేదని స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మూల విజయ రెడ్డి, నాయకులు కౌశిక హరి, జెడ్పీటీసీ ఆముల నారాయణ, గనముక్కుల తిరుపతి, కల్వచర్ల కృష్ణ వేణీ, జహిద్ పాషా, రాకం వేణు, దూటాసి మల్లేష్, కొలిపాక మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు గెలుపుకు సహకరించిన నాయకులకు,కార్యకర్తలకు కృతజ్ఞతాభివందనాలు.

#### - మండల కాంగ్రెస్ పార్టీ. మంథని

**సూర్య మంథని**



మంథని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిల్ల శ్రీధర్ బాబు గెలుపుకు అఖండ మెజార్టీ తో గెలిపించిన మంథని నియోజకవర్గ ప్రజలకు, మంథని మండల నాయకులకు, కార్యకర్తలకు,కాంగ్రెస్ పార్టీ అభిమానులకు అన్ని అనుబంధ సంఘాల నాయకులకు మంథని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. మంథని మండలం లో ప్రియతమ నాయకులు దుద్దిల్ల శ్రీధర్ బాబు కు 4786.మెజారిటీ వచ్చినందుకు చాలా సంతోషం గా ఉందని ,అందరికీ ఎల్లప్పుడూ కష్టసుఖాల్లో కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, ఎంపీపీ కొండ శంకర్, మంథని అసెంబ్లీ ఎన్నికల మీడియా కన్వీనర్ ఇనుముల సతీష్, మండల మరియు టౌన్ ప్రచారకమిటీ చైర్మన్ వోద్నాల శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి జనగామ నర్సింగరావు, కుడుదుల వెంకన్న,జిల్లా ఉపాధ్యక్షులు నూకల బానయ్య ,మంథని టౌన్ అధ్యక్షులు పోలు శివ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్,, వైస్ ఎంపీపీ స్వరూప్ రెడ్డి,ఎంపిటిసిలు ప్రభాకర్ రెడ్డి, రాజయ్య , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్,మరియు నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థలో 27న గుర్తింపు సంఘం ఎన్నికలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో ఈ నెల 27వ తేదీన గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించడానికి రంగం సిద్ధమైంది. హైదరాబాద్ లోని ఆర్ ఎల్ సి కార్యాలయంలో ఎన్నికల నిర్వహణాధికారి డి.శ్రీనివాసులు వివిధ యూనియన్ లతో సమావేశం నిర్వహించారు. సింగరేణి సంస్థలో గత నెల గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా సాధారణ ఎన్నికలు ఉన్న దృష్ట్యా వాయిదా వేశారు. ప్రస్తుతం ఎన్నికలు నిర్వహించడానికి సన్నాహాలు సిద్ధం చేశారు. సింగరేణి సంస్థలో మొత్తం 39748 ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరందరు గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ సమావేశంలో సింగరేణి సిఅండ్ఎండి, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి) జనరల్ సెక్రటరీ వాసిరెడ్డి సీతారామయ్య, తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) అధ్యక్షులు బి.వెంకట్రావు, జనరల్ సెక్రటరీ మిర్యాల రాజిరెడ్డి, సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్(ఐఎన్టీయూసీ) అధ్యక్షుడు జనక్ ప్రసాద్, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్(బిఎంఎస్) అధ్యక్షుడు పులి రాజిరెడ్డి, సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్(హెచ్ఎంఎస్) అధ్యక్షుడు రియాజ్ అహ్మద్, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) తరపున ఏ.నరసింహ రావు, సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్(టిఎన్టియూసీ), గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం, సింగరేణి గని కార్మిక సంఘం, తెలంగాణ సింగరేణి కార్మిక సంఘం, శ్రామిక శక్తి గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం,తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం, తెలంగాణ రీజనల్ సింగరేణి కార్మిక సంఘం, సింగరేణి డ్రైవర్స్ ఈపి ఆపరేటర్ అండ్ అండర్ గ్రౌండ్ అల్ ట్రేడ్ వర్కర్స్ అసోసియేషన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




### ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ను ముఖ్యమంత్రి ని చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గా మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని చేయాలని హైదరాబాద్ కి కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లారు. హైదరాబాద్ లో ని గచ్చిబౌలి లోని ఎల్లా హోటల్ లో సి ఎల్ పి మీటింగ్ జరుగుతున్న సందర్భంగా ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని తెలంగాణ ముఖ్యమంత్రి ని చేయాలనీ మంథని నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లారు.

### కాంగ్రెస్ కార్యకర్త పై బీఆర్ఎస్ నాయకుల దాడి

#### సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి అతని అనుచరులపై కేసు నమోదు

**సూర్య ముత్తారం**



కాంగ్రెస్ కార్యకర్త పై దాడి చేసిన ముత్తారం సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి అతని అనుచరులపై కేసు నమోదు చేసినట్లు ముత్తారం ఎస్సై మధుసూదన్ రావు తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మైదంబండ గ్రామ పంచాయతీలోని సర్వారం గ్రామానికి చెందిన పెయ్యల పోశం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గెలుపొందిందని సంబరాలు చేసుకుంటుండగా సర్వారం గ్రామానికి చెందిన చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, జంగా వెంకట్ రెడ్డి, చీరాల కుమార్, కాపు ప్రతాప్ రెడ్డి, చీరాల శ్రీను, సోలేటి సంతు అక్కడికి వచ్చి తనపై దాడి చేశారని పోశం పోలీస్ స్టేషన్ లో ఆదివారం రాత్రి ఫిర్యాదు చేశాడు. అడ్డువచ్చిన తన కుమారుడు సాయి తేజ, భార్య స్వరూపను సైతం కట్టెలతో కొడుతూ కాళ్లతో తన్నుతూ చేతులతో పిడి గుద్దులు గుద్దారని ఫిర్యాదులో బాధితులు పేర్కొన్నారు. గ్రామంలో విచారణ జరిపి దాడి చేసిన రాజిరెడ్డితో పాటు పలువురిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. శ్రీధర్ బాబు గెలుపును జీర్ణించుకోలేకనే మా కార్యకర్తలపై దాడి దాడిని ఖండిస్తున్నాం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సదానందం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీధర్ బాబు మంథని ఎమ్మెల్యేగా గెలుపొందడాన్ని జీర్ణించుకోలేకనే బీఆర్ఎస్ పార్టీకి చెందిన సింగిల్ విండో చైర్మన్, తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులపై అకారణంగా దాడి చేయడం పిరికి పంద చర్యని మాజీ జెడ్పిటిసి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం అన్నారు. కాంగ్రెస్ నాయకులపై అకారణంగా ఇంటికెళ్ళి దాడి చేసిన చైర్మన్ రాజిరెడ్డితో పాటు తన అనుచరులపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆయన డిమాండ్ చేశారు.

### ఎమ్మెల్యే కు ఘన సన్మానం

**సూర్య-పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి ఎమ్మెల్యే గా గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయరామనరావు ను సోమవారం పెద్దపల్లి జిల్లా రియల్టర్ల సంఘం



అధ్యక్షుడు పెగడ రమేష్ ఆధ్వర్యంలో ఆ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువా కప్పి గజమాల తో సన్మానించారు. పెద్దపెల్లి జిల్లా రియల్టర్స్ సమస్యలు పరిష్కరించాలని, గత పాలకులు పెద్దపల్లి రియల్టీలను ఎన్నో ఇబ్బందులకు గురి చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఎన్నోసార్లు ఆ పాలకులను కలిసి పెద్దపెల్లి జిల్లా అసోసియేషన్ తరపున తమ ఇబ్బందులను తెలియజేయడం జరిగిందని, అయినా ఆ పాలకులు కఠిన నిర్ణయాలు తీసుకొని ఉక్కు పాదం కింద తొక్కే విధంగా వ్యవహరించడం జరిగిందని వాపోయారు. తమ ఇబ్బందులను తొలగించాలని కోరారు. రియల్ టర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు రేగుంట అశోక్ గౌడ్ ,కటికనపల్లి రవి తదితరులు ఉన్నారు.

### శ్రీధర్ బాబు గెలుపుకై ఓటు వేసిన ప్రజలకు పాదాభివందనాలు

#### -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ

**సూర్య ముత్తారం**



నవంబర్ 30వ తారీఖున జరిగిన శాసనసభ ఎన్నికల్లో దుద్దిల్ల శ్రీధర్ బాబును అత్యధిక మెజార్టీతో గెలిచిన సందర్భంగా ముత్తారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ మాట్లాడుతూ ముత్తారం మండల ప్రజలకు, శ్రీధర్ బాబు గెలుపుకై కృషిచేసిన కాంగ్రెస్ తాజా, మాజీ ప్రజా ప్రతినిధులకు, సీనియర్ నాయకులకు, మహిళ కమిటీలకు, బీసీ సెల్, ఎస్సీ సెల్, మైనార్టీ సెల్, కిసాన్ సెల్, ఎన్ ఎస్ యు ఐ, వివిధ హోదాల్లో ఉన్న నాయకులకు, కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు, కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా కాంగ్రెస్ పార్టీ తరుపున పాదాభివందనం తెలియజేస్తున్నాను.

### ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పెద్దపల్లి ఎమ్మెల్యేగా గెలుపొందిన చింతకుంట విజయరమణ రావు ను హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసిన పెద్దపెల్లి జిల్లా రియల్ ఎస్టేట్ సంఘం యాదవ సంఘం అధ్యక్షులు పెగడ రమేష్ యాదవ్ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

### మొక్కు తీర్చుకున్న అభిమానులు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి విజయ రమణారావు గెలవాలని మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఒడుసుల పరశురామ్ పోలింగ్ ముందు ఊరి పోచమ్మ దేవతను వేడుకున్నాడు. కోరిక తీరడంతో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరశురాం సోమవారం పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 21 కొబ్బరికాయలు పోచమ్మ తల్లికి సమర్పించి మొక్కు తీర్చుకున్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు మేలు జరుగుతుందని ఆకాంక్షించారు. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు,కర్యాకర్తలకు అండగా అందుబాటులో ఉంటా

## - మాజీ ఎమ్మెల్యే : రసమయి బాలకిషన్

**సూర్య - మానకొండూర్ :**
ప్రజలకు, కర్యాకర్తలకు, అండగా అందుబాటులో ఉంటా ప్రజా తీర్పును గౌరవిస్తానాని పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా నాకు సంతృప్తి నిచ్చిందన్నారు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్.మానకొండూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానకొండూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని జాతీయ స్థాయిలో మండలాలకు గుర్తింపు తెచ్చానన్నారు.తెలంగాణ ప్రజలు మార్పు కోరుకున్నారు కాబట్టే రాష్ట్ర వ్యాప్తంగా మార్పు జరిగిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీల పథకాలు ప్రజలకు అందేలా పోరాటం చేస్తాంమన్నారు.ఆరు గ్యారంటీల పై మొదటి సంతకం పెట్టి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి లేదంటే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.మా కార్యకర్తలు శక్తి వంచన లేకుండా పని చేశారని నాయకులకు, కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు, అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.అధికారం అనేది శాశ్వతం కాదు కాబట్టి మేము మళ్ళీ అధికారంలోకి వచ్చే విధంగా కార్యాచరణలు చేస్తాం అని చెప్పారు. మానకొండూర్ నియోజకవర్గంలో మిగిలి పోయిన పనులు గెలిచిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పూర్తి చేస్తాడని ఆశిస్తున్నాట్లు తెలిపారు. గుండారంలో తనకు వ్యవసాయ క్షేత్రం ఉందని వ్యవసాయం చేసుకుంటూ నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ



కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు, జడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, శాతరాజు యాదగిరి,ముద్దసాని ప్రదీప్ రెడ్డి, కిరణ్, శేఖర్, అనిల్, సందీప్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అంకంపల్లి లో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**
అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు భారీ మెజార్టీతో గెలుపొందడం పట్ల సోమవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం అంకంపల్లి లో సర్పంచ్ ఆకుల చిరంజీవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి సీట్లు పంచి పెట్టి గ్రామంలో భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల చిరంజీవి, నాయకులు కొత్తూరి మొండయ్య,కాంచన చంద్రయ్య ,ఆకుల సదయ్య, శ్రీనివాస్ ,తోట కుమార్, గోవర్ధన్,రాజు, సంపత్ నవీన్, శ్రీను, ఓదెలు, రాజేశం ,రాయలింగు, ప్రభాకర్, శ్రీనివాస్, శంకరయ్య, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# నరసింహుని సన్నిధిలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పూజలు

**సూర్య ధర్మపురి**
ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని కరీంనగర్ జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలా సేతుపతి శ్రీ స్వామివారిని సోమవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ముందుగా దేవస్థానం సాంప్రదాయం ప్రకారం మేళతాళాలతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనం ఇచ్చిన తదుపరి దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం వేదపండితులు ముత్యాల శర్మ, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, అర్చకులు నంభి నరసింహ మూర్తి, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.





# ఎన్నికల్లో ఇచ్చిన మాట నెరవేరుస్తా ...

## - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి .

**సూర్య ఇల్లందకుంట::**
జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పనిసరిగా నెరవేరుస్తానని హుజురాబాద్ నియోజకవర్గం నూతన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు ఆదివారం ప్రకటించిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయ దుందుభి మోగించిన పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ఈ విజయం నియోజకవర్గ ప్రజలదని కెసిఆర్ అభివృద్ధిని చూసి ఓటేశారని ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని మాట తప్పకుండా నెరవేరుస్తానని నా భార్య పిల్లలతో నా కుటుంబం మొత్తం హుజురాబాద్లో ఉండి ప్రజల మంచి చెడులు చూసుకుంటూ నిరంతరం కృషి చేస్తానని అన్నారు మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని పేర్కొన్నారు



# పారిశుద్ధ్య పనులు పరిశీలన

**సూర్య-పెద్దపల్లి రూరల్**
మండలంలోని దేవుని పల్లి గ్రామంలో ఇటీవల జరిగిన జాతర సందర్భంగా ఆలయ ప్రాంగణంలో పారిశుద్ధ్య పనులను ఎంపీడీవో రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా అయన ఆలయ ప్రాంగణ ప్రాంతాలను శు భ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీ ఓ సుదర్శన్ ఉన్నారు.

# పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య..

**సూర్య బోయిన్ పల్లి**



మండలంలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన కొలుపుల విజయ్ 28 సం. జీవనోపాధి కొరకు దుబాయ్ వెళ్లి ఐదు నెలల క్రితం తిరిగి స్వస్థలం చేరుకున్నాడు. 15 రోజుల నుండి తీవ్ర కడుపునొప్పితో బాధపడుతూ భరించలేక గత నెల 23వ తేదీన పురుగుల మందు తగగా గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్ఐ మహేందర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# విజ్జన్నకు మంత్రివర్గంలో చోటు కల్పించాలి.

**సూర్య ఓదెల**
ఓదెల మండలం కొలనూరు రైల్వే గేట్ దగ్గర ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన తెలంగాణ ఉద్యమకారులను కేసీఆర్ మర్చిపోయి కనీస గౌరవం ఇవ్వకుండా అడుగడుగునా అవమానపరిచి ఉద్యమకారుల ఆత్మాభిమానం మీద దెబ్బ కొట్టి, హీనంగా చూశారని అయితే ఉద్యమం రోజుల్లో ఉద్యమకారుల అలుపెరుగని పోరాటం చూసిన సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉద్యమకారులకు తగు న్యాయం చేస్తానని కాంగ్రెస్ నాయకులు ప్రకటించడంతో ఉద్యమకారులు కాంగ్రెస్ గెలుపు కోసం కష్టపడి పని చేశారని వారికి కృతజ్ఞతలు తెలియజేసాడు. ఈ సందర్భంగా పెద్దపెల్లి అభ్యర్థి విజయ రమణారావును ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నామని ఆయన అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న రేవంత్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు. విజయ రమణారావుకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని కాంగ్రెస్ పెద్దలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సామ రాజేందర్, కర్రే లక్ష్మారెడ్డి, అమ్ముల శంకర్, తుమ్మల బాబు, దేవేందర్, గుండేటి రమేష్, దొడ్ల బాబురావు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలిపిన రాయికల్ నాయకులు

**సూర్య, రాయికల్**
జగిత్యాల ఎమ్మెల్యేగా డాక్టర్ సంజయ్ కుమార్ రెండవసారి గెలుపొందడం పట్ల రాయికల్ మండల నాయకులు పెద్ద ఎత్తున తరలివెల్లి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు,వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి,ఎంపీపీ సంధ్యారాణి,జెడ్పీటీసీ అశ్విని జాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాణి సాయికుమార్,కౌన్సిలర్లు, సింగల్ విండో చైర్మన్లు,వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు,మాజీ ప్రజప్రతినిధులు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఇది తెలంగాణ ప్రజల గెలుపు

## - దొమ్మటి నర్సయ్య...

**సూర్య, ఎల్లారెడ్డిపేట 02**
తెలంగాణ ప్రజలు విజయం సాధించారని, ఇది ప్రజల గెలుపనీ అంతిమంగా న్యాయం, నీతి గెలిచిందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మటి నర్సయ్య అన్నారు. మండల కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో దొమ్మటి నరసయ్య మాట్లాడుతూ.... ఇది ప్రజల ప్రభుత్వం అని ప్రజలకు అండగా ఉంటామని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశలు, ఆకాంక్షలు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు వారధిగా ఉండి సంక్షేమ పథకాలను గడప గడపకు చేరవేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పందిర్ల లింగం గౌడ్, వంగ గిరిధర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, నాయకులు చెన్ని బాబు,మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజు యాదవ్, గుండాడి రాంరెడ్డి, గంట దేవ గౌడ్, గంట, బుచ్చ గౌడ్, గంట అంజా గౌడ్, పందిర్ల శ్రీనివాస్ గౌడ్, అంతర్పుల గోపాల్, పసుల కృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రౌండ్ రౌండ్ కు ఆధిక్యతను ప్రదర్శించిన కౌశిక్ రెడ్డి



**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు ఆదివారం జరగగా సమీప ప్రత్యర్థి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ పై విజయం సాధించిన బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి రౌండ్ రౌండ్ కు తన ఆధిక్యతను కనబరిచారు. హుజురాబాద్ నియోజకవర్గంలో గురువారం జరిగిన ఎన్నికలు పోలైన ఓట్లను లెక్కించడానికి 22 రౌండ్లు గా అధికారులు నిర్ణయించారు. ప్రతి రౌండ్ లోను కౌశిక్ రెడ్డి తన ఆధిక్యతను కనపరుస్తూనే ఉన్నారు. మొదటి రౌండ్ లో 3907 ఓట్లు సాధించి కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్ బాబు పై ఒక వెయ్యి 61 ఓట్ల ఆధిక్యత కనపరిచారు. ప్రతి రౌండ్ లో కాంగ్రెస్ అభ్యర్థి పై కనబరుస్తూనే ఉన్నారు. ఏ రౌండ్ లో కూడా 3 వేలకు తక్కువ కాకుండా ఓట్లు సాధించారు. మొదటి రౌండ్ నుండి 12 వ రౌండ్ వరకు కాంగ్రెస్ పార్టీ రెండో స్థానంలో ఉండగా మూడో స్థానంలో బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ ఉన్నారు. కాగా 13 వ రౌండ్ లో మాత్రం బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ బిఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్ రెడ్డి పై 178 ఓట్ల స్వల్ప ఆధిక్యత లభించింది. తిరిగి 14వ రౌండులో టిఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్ రెడ్డి 3619 ఓట్లు సాధించి ఈటల రాజేందర్ కన్నా 999 ఓట్ల ఆధిక్యత సాధించి తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకున్నారు. తిరిగి 19వ రౌండ్ లో బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ 916 ఓట్లు, 20, 21, 22 వ రౌండ్లలో స్వల్ప ఆధిక్యత కనబరిచారు. కేవలం కమలాపూర్ మండలంలోని ఈటల రాజేందర్ కు స్వల్ప ఆధిక్యత లభించింది. హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మండలాల్లో కౌశిక్ రెడ్డి ఆధిక్యత కొనసాగింది. ఎన్నికల ఫలితాల ముందు హుజురాబాద్ లో ఈటల రాజేందర్ గెలుస్తారని పలు రిపోర్టులు సర్వేలు ఇచ్చాయని ప్రచారం జరిగింది. బిజెపి నాయకులు సైతం కాంగ్రెస్, బిజెపిల మధ్య పోటీ ఉంటుందని కౌశిక్ రెడ్డి మూడో స్థానంలో ఉంటారని అభిప్రాయ పడ్డారు. సర్వేలకు భిన్నంగా, నాయకుల ప్రచారాలకు భిన్నంగా టిఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్ రెడ్డి మాత్రం తన ఆధిక్యతను నిలబెట్టుకుంటూ ఈటల రాజేందర్ పై విజయం సాధించారు. కాగా 18వ రౌండ్ వరకు ఈటల రాజేందర్ మూడో స్థానంలోనే ఉన్నారు. చివరగా నాలుగు రౌండ్లలో ఆధిక్యత కనబరిచి రెండో స్థానంలోకి వచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్ బాబు యువకుడైనప్పటికీ మంచి ఓట్లను సాధించారని, చివరి రోజుల్లో సరైన పోల్ మేనేజ్ మెంట్ చేయగలిగితే మరిన్ని ఓట్లు వచ్చేవి అని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు.

## పరామర్శ

**సూర్య, చందుర్తి**



చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన వంగ వినయ్ గత నెలలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబాన్ని రోడ్డు ప్రమాదంలో గాయపడిన వంగ గణేష్ అలాగే గ్రామంలో బిజెపి బూతు అధ్యక్షులు కాసారపు ప్రశాంత్ రెడ్డి తల్లి గారైన అమృతమ్మ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను సోమవారం రోజున బిజెపి నాయకులు డాక్టర్ చెన్నమనేని వికాస్ వారి సతీమణి దీప పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు మీరు వెంట రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్ చెందుతూ ఉపసర్పంచ్ చిర్రం తిరుపతి నాయకులు చింతకుంట సాగర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు



## కేటీఆర్ ను కలిసిన సిరిసిల్ల నేతలు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల ఎమ్మెల్యేగా ఐదవ సారి గెలుపొందిన టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామా రావును సోమవారం సిరిసిల్ల బిఆర్ఎస్ నేతలు హైదరాబాదులో కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ కు వారు శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కల్వకుంట్ల తారకరామారావును మర్యాదపూర్వకంగా కలుసుకొని సిరిసిల్ల శాసనసభ అభ్యర్థత్వ ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ చీటీ నర్సింగరావు, రాష్ట్ర కార్యదర్శి గుడురి ప్రవీణ్, బిఆర్ఎస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, జిల్లా అధ్యక్షులు తోట అగయ్య, సిరిసిల్ల పురపాలక సంఘం అధ్యక్షురాలు జిందం కళ చక్రపాణి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్, వలస కృష్ణ హరి, కొండ రమేష్ తదితరులు కేటీఆర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

## రాజీనామా చేసిన టెక్స్టైల్ కార్పొరేషన్ చైర్మన్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



రాష్ట్ర పవర్ లూమ్ అండ్ టెక్స్టైల్ కార్పొరేషన్ చైర్మన్ పదవికి గూడూరు ప్రవీణ్ తన రాజీనామా సమర్పించారు. ఈ మేరకు సోమవారం తన రాజీనామా లేఖను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పంపించారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నియమింపబడ్డ అన్ని కార్పొరేషన్ల చైర్మన్లు సోమవారం తమ రాజీనామాలను సమర్పించారు. ఇదే కోవలో సిరిసిల్ల పట్టణానికి చెందిన గూడూరి ప్రవీణ్ కూడా తన రాజీనామా లేఖను సమర్పించారు.



## ఘనంగా శ్రీకాంతాచారి వర్ధంతి వేడుకలు

**సూర్య ముస్తాబాద్**

తెలంగాణ తొలి అమరుడు కాసోజు శ్రీకాంత చారి వర్ధంతి వేడుకలు సోమవారం మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం2009 సంవత్సరంలో ప్రాణ త్యాగం చేసిన విశ్వబ్రాహ్మణ బీసీ ముద్దుబిడ్డ కాసోజు శ్రీకాంత చారి తొలి అమరుడని సంఘ మండల అధ్యక్షుడు చింతోజు బాలయ్య అన్నాడు. కాసోజు శ్రీకాంత చారి ఆశయాలు కొనసాగించాలని అన్నాడు.అనంతరం శ్రీకాంతాచారి చారి చిత్రపటానికి సంఘ సభ్యులు పూలమాలలు వేసి గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అనిల్, సత్యనారాయణ సంతోష్,కిషన్,రాజు,నవేంచారి,రాము, ప్రభాకర్,నర్సింహచారిలు పాల్గొన్నారు.

## ప్రజా తీర్పును గౌరవిస్తాం

**- జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్ రావు**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

%న్యాయ నిర్ణేతలైన ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తామని జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్ రావు, స్పష్టం చేశారు. సిరిసిల్ల ఎమ్మెల్యేగా కేటీఆర్ గెలుపొందిన సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సోమవారం పాత బస్టాండ్ లో బిఆర్ఎస్ కార్యకర్తలు టపాసులు పేల్చి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా చీటి లక్ష్మణ్ లక్ష్మణ్ రావు మాట్లాడుతూ..... కేటీఆర్ ను భారీ మెజారిటీ తో గెలిపించిన ప్రజల యొక్క రుణం తీర్చుకోలేనిది అన్నారు. కేటీఆర్ చేసిన అభివృద్ధికే ప్రజలు పట్టం కట్టారని తెలిపారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పిల్లి రేణుక కిషన్, సెస్ డైరక్టర్ కృష్ణ హరి, ఫ్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఎంపిటిసి లు పందిర్ల నాగరాణి గౌడ్, ఎలగందుల అనసూయ , పట్టణ అధ్యక్షులు బండారి బాల్ రెడ్డి , బిఆర్ఎస్ నాయకులు లాల్ మొహమ్మద్, పర్శరాములు, నర్సింలు, కొండ రమేష్, దర్వేశ్, తదితరులు పాల్గొన్నారు.









## సోనియా గాంధీ రుణం తీర్చుకున్నాం

**సూర్య సిరిసిల్ల టౌన్**

తెలంగాణ ప్రజలు ప్రత్యేక రాష్ట్ర ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకున్నారని,ఏ నమ్మకంతో పదవిని కట్టబెట్టారో అంతే విశ్వాసంతో ప్రజాసేవ చేస్తామని కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,గడ్డం నరసయ్య,నాగుల సత్యనారాయణ గౌడ్ అన్నారు.సోమవారం సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.కేకే మహేందర్ రెడ్డి ఓడిపోలేదని నైతిక విజయం సాధించారని అదే ధైర్యంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిందని ప్రజలతో మామేకమై ప్రజాసేవకే అంకితం అవుతామన్నారు.తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణాన్ని ప్రజలు తీర్చుకున్నారని అదే నమ్మకంతో రాబోయే రోజుల్లో పార్టీని బలోపేతం చేస్తూ,మరోవైపు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.ఈ సమావేశంలో ఆకునూరి బాలరాజు,మాజీ కౌన్సిలర్ యేళ్ల లక్ష్మీనారాయణ,మహిళా అధ్యక్షురాలు కాముని వనిత,మడుపు శ్రీదేవి,ఆడేపు చంద్రకళ, వెలుముల స్వరూప తదితరులు పాల్గొన్నారు.



## మొక్కులు చెల్లించుకున్న కాంగ్రెస్ నాయకులు

**సూర్య సిరిసిల్ల టౌన్**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 101 కొబ్బరికాయలు కొడతానని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు మొక్కుకోగా అట్టి మొక్కును చెల్లించుకున్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అరాచక పాలన పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 101 కొబ్బరి కాయలు కొడతానని సిరిసిల్ల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కి మొక్కగా నిన్నటి ఫలితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడుతుండడంతో ఈరోజు వెంకన్నకు మొక్కులు చెల్లించుకున్నారు. ఆకునూరి బాలరాజు సమక్షంలో 101కొబ్బరికాయలను కొట్టి మొక్కులు చెల్లించారు. దుష్ట పాలన అంతమై కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలంతా కోరుకున్నారని దానికి అనుగుణంగానే ఫలితాలు వచ్చాయని కాంగ్రెస్ పార్టీ ప్రజా అవసరాల ను దృష్టిలో పెట్టుకొని ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయబోతున్నామని ఆకునూరు బాలరాజు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ గౌడ్,మాజీ కౌన్సిలర్ ఎల్లె లక్ష్మీనారాయణ,పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు గోలి వెంకటరమణ,కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కాముని వనిత,వెలుముల స్వరూప,కౌన్సిలర్ ఆకునూరి విజయ తదితరులు పాల్గొన్నారు.

# గెలిపించిన ప్రజల నమ్మకాన్ని నిలబెడతా

## - ఫేక్ వీడియోలతో దుష్ప్రచారం తగదు - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

సూర్య, హుజురాబాద్



నాపై ఎంత దుష్ప్రచారం చేసిన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా ఫేక్ వీడియోలు వైరల్ చేసిన నన్ను నమ్మి ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల నమ్మకాన్ని నిలబెడతానని హుజురాబాద్ నూతన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నా విజయం కోసం అహర్నిశలు కృషిచేసిన టిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతిని ధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ధన్యవాదాలు అని, వారికి సేవ చేసుకుంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. నియోజకవర్గం అభివృద్ధి చేస్తానని నమ్మి ప్రజలు నన్ను గెలిపించినందున వారికి అందుబాటులో ఉంటూ ప్రభుత్వం నుండి నిధులు తీసుకొని వచ్చి అభివృద్ధి చేస్తానని అన్నారు. నాతో పాటు ప్రచారంలో కృషి చేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నన్నునా సతీమణి శాలిని రెడ్డి కూతురు శ్రీనికారెడ్డిల విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకున్నందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రభుత్వము నుండి నిధులు సాధిస్తానని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం రూపొందించిన దళిత బంధు, రైతుబంధు, రైతు భీమా, బీసీ బంధు లాంటి అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ వీటితో పాటు ఎన్ని సంక్షేమ పథకాలు పెట్టి ప్రజలకు చేకూరుస్తే మంచిదని అన్నారు. నిధులు విడుదల చేయడంలో వివక్ష చూపితే ప్రజలతో కలిసి ఆందోళన చేపట్టడం జరుగుతుందని అన్నారు.

**- ఫేక్ వీడియోలతో దుష్ప్రచారం తగదు....**

ఎన్నికలకు ముందు ప్రజల్లో నన్ను తక్కువ చేయడం కోసం కొంతమంది అదే పనిగా ఫేక్ వీడియోలు వైరల్ చేశారని, ఎన్నికలు అయిపోయిన తర్వాత కూడా టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డితో కలిసి తాను మాట్లాడినట్లు పాత ఫోటోలు జతచేసి ఫేక్ వీడియోలు వైరల్ చేస్తున్నారని ఇది తగదని అన్నారు. ఎన్నికల తర్వాత ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేద్దామని అసత్య ప్రచారాలు, విష ప్రచారాలు బంద్ చేయాలని ఆయన కోరారు.

**- నేను ఉన్నంత వరకు బిఆర్ఎస్ లోనే...**

నేను ఉన్నంత వరకు బిఆర్ఎస్ లోనే ఉంటానని, ఎలాంటి పార్టీ మార్పులు ఉండవని ఆయన అన్నారు. నన్ను రాజకీయంగా ఎదిగించిన కేసిఆర్, కేటీఆర్, హరీష్ రావుల మేలు మర్చిపోయేవాడిని కాదని, ఉన్నంత కాలం గులాబీ కండువాతోనే ఉంటానని ఆయన అన్నారు. ఈ సమావేశంలో కౌశిక్ రెడ్డి సతీమణి శాలినీ రెడ్డి, కూతురు శ్రీనికారెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి, చొల్లేటి కిషన్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఐలయ్య, మహిళా అధ్యక్షురాలు రమాదేవి, గందె శ్రీనివాస్, పలువురు కౌన్సిలర్లు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల తీర్పు గౌరవిస్తా

## - మాజీ ఎమ్మెల్యే : ఆరేపల్లి మోహన్

సూర్య - మానకొండూర్



తన ఎన్నికల ప్రచారంలో తను వెన్నంటి ఉండి నడిచిన నాయకులకు, కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ కృతజ్ఞతలు తెలియజేశారు. మానకొండూరు నియోజకవర్గం బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అరెపల్లి మోహన్ మాట్లాడారు. ఓటర్లను చూస్తే ప్రభుత్వం మీద ఎంత ప్రజలు ఎంత వ్యతిరేకతతో ఉన్నారో అర్థం అవుతుందన్నారు. ప్రతి రౌండ్లో 1000 ఓట్లు బిజెపికి పడితే నాలుగు రెట్లు కాంగ్రెస్ పార్టీకి పడ్డాయని ప్రజల్లో కెసిఆర్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్న నిశ్చయంతో ప్రజలు ఉన్నారనేది వ్యక్తమవుతుందన్నారు. స్థానికుడైనప్పటికీ ప్రజలు ఓట్లు వేసి తనకు మద్దతు తెలుపలేదని స్థానిక ఎమ్మెల్యే పై వ్యతిరేకత తనపై ప్రభావం చూపించిందని ప్రజలు తీర్పును ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న రేవంత్ రెడ్డికి మానకొండూరు ఎమ్మెల్యేగా గెలిచిన కవ్వంపల్లి సత్యనారాయణకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. నిత్యం ప్రజల సమస్యల కొరకు ప్రజల అవసరాలు తీర్చే విధంగా నూతన ప్రభుత్వం పని చేస్తుందని ఆశాభావంతో ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. తన రాజకీయ జీవిత చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా మానకొండూర్ లో కవ్వంపల్లి,రసమయి ఓటర్లకు పోటా పోటీగా విపరీతమైన డబ్బు,మద్యంతో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, రాష్ట్ర హెూల్సేల్ మెంబర్ దండు కొమురయ్య, జిల్లా అధికార ప్రతినిధులు అలివేలు సమ్మిరెడ్డి, బోతల కళ్యాణ్ చంద్ర, అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాపాక ప్రవీణ్,గాజుల స్వప్న,ఏనుగుల అనీల్, మియాపురం లక్ష్మణాచారి,భాషాబోయిన ప్రదీప్ యాదవ్, ఎదులాపురం అశ్వన్ తేజ, నందగిరి బలరాం,బుద్దుల తిరుపతి, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నేడు అల్ఫోర్స్‌లో అయ్యప్ప మహాపడిపూజ మహెూత్సవం

సూర్య కరీంనగర్ ప్రతినిధి



లోకకల్యాణార్థమై, మానవాలి శ్రేయస్సుకై ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ మేన్ క్యాంపస్ ప్రాంగణంలో అత్యంత వైభవోపేతంగా శ్రీశ్రీశ్రీ చక్రవర్తుల పురుషోతమాచార్యులు గురుస్వామి (గూడెం స్వామి) మార్గదర్శకమున శాస్త్రోంగా వేద మంత్రాల మధ్య పదునెట్టంబడి పూజను శరణుఘోష మధ్య 05వ తేదీన మంగళవారం రోజున సా.7.00 గంటల నుండి అత్యంత భక్తిశ్రద్ధలతో శరణుఘోషతో దేదీప్యమానంగా దీక్షా నియమాలను పాటిస్తూ స్వామి వారి అపురూప ఘట్టమైన పడిపూజను ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగినదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి గురుస్వామి చెప్పారు. పూజలో భాగంగా మహా గణపతి పూజ, సుబ్రహమణ్య స్వామి ఆరాధన మరియు విశేష భజన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. పడిపూజ అనంతరం అల్పను నిర్వహించబడునని తెలిపారు. దీక్షాపరులు మరియు భక్తులందరు ఏక సంఖ్యలో విచ్చేసి స్వామి వారి కృపాకటాక్షమునకు పాత్రులై ఆధ్యాత్మిక వాతావర్ణాన్ని మరింత శోభాయమానంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల సిబ్బంది, పలువురు దీక్షాపరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నరసింహుని సన్నిధిలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పూజలు

సూర్య ధర్మపురి

ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని కరీంనగర్ జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలా సేతుపతి శ్రీ స్వామివారిని సోమవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ముందుగా దేవస్థానం సాంప్రదాయం ప్రకారం మేళతాళాలతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనం ఇచ్చిన తదుపరి దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం వేదపండితులు ముత్యాల శర్మ, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, అర్చకులు నంభి నరసింహ మూర్తి, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వాహనం ఢీకొని యువకుడు మృతి

సూర్య వెల్గటూర్

జగిత్యాల జిల్లా వెల్గటూర్ గ్రామ శివారులోని మెగా కంపిని సర్జిఫుల్ డిటి-5 వద్ద వాహనం ఢీకొని శుభాష్(35) అనే యువకుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వెల్గటూర్ ఎసై శ్వేత తెలిపిన వివరాల ప్రకారం వెల్గటూర్ గ్రామ శివారులో ని మెగా కంపిని ఏక్షకావేటర్ వొల్వ వాహనం లో క్లినర గా పని చేస్తున్న ఉత్తరప్రదేశ్ కు చెందిన శుభాస్ వాహనం వెనుకాల నిలుచోని ఉండగా వొల్వ వాహనం నడుపుతున్న ఆపరేటర్ అజాగ్రత్తగా నిర్లక్ష్యంతో వాహనాన్ని రివర్స్ తీసే క్రమంలో మృతుడు శుభాస్ ని ఢీకొట్టగా అతని రెండు కాళ్ళుకు రక్తగాయలు కావడంతో చికిత్స కోసం కరీంనగర్ తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయినట్లు మెగా కంపిని అడ్మిని బొల్లం శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎసై శ్వేత తెలిపారు.పోస్టుమార్టం అనంతరం మృతుడి శవాన్ని అతని భార్య సీమ కుమారికి అప్పగించినట్లు తెలిపారు..

# ప్రజలకు,కర్యాకర్తలకు అండగా అందుబాటులో ఉంటా

## - మాజీ ఎమ్మెల్యే : రసమయి బాలకిషన్

సూర్య - మానకొండూర్ :



ప్రజలకు, కర్యాకర్తలకు, అండగా అందుబాటులో ఉంటా ప్రజా తీర్పును గౌరవిస్తానాని పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా నాకు సంతృప్తి నిచ్చిందన్నారు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్.మానకొండూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానకొండూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని జాతీయ స్థాయిలో మండలాలకు గుర్తింపు తెచ్చానన్నారు.తెలంగాణ ప్రజలు మార్పు కోరుకున్నారు కాబట్టే రాష్ట్ర వ్యాప్తంగా మార్పు జరిగిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీల పథకాలు ప్రజలకు అందేలా పోరాటం చేస్తాంమన్నారు.ఆరు గ్యారంటీల పై మొదటి సంతకం పెట్టి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి లేదంటే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.మా కార్యకర్తలు శక్తి వంచన లేకుండా పని చేశారని నాయకులకు, కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు, అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.అధికారం అనేది శాశ్వతం కాదు కాబట్టి మేము మళ్ళీ అధికారంలోకి వచ్చే విధంగా కార్యాచరణలు చేస్తాం అని చెప్పారు. మానకొండూర్ నియోజకవర్గంలో మిగిలి పోయిన పనులు గెలిచిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పూర్తి చేస్తాడని ఆశిస్తున్నాట్లు తెలిపారు. గుండారంలో తనకు వ్యవసాయ క్షేత్రం ఉందని వ్యవసాయం చేసుకుంటూ నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు, జడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, శాతరాజు యాదగిరి,ముద్దసాని ప్రదీప్ రెడ్డి, కిరణ్, శేఖర్, అనిల్, సందీప్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.